

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 45 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 15, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# నియంతల పోకడలు..
# నిలువునా ముంచెను !



అధికారులు చాటుమాటున చేసే పొరపాట్లకు బాధితులు ఎవరు

అధికార హోదాను వ్యక్తిగత గౌరవానికి జతకట్టడం సరికాదు

మంత్రులు కలెక్టర్లను దూషించినప్పుడు అధికారుల ఆత్మగౌరవం ఎటు పోయింది

జర్నలిస్టులు అవాస్తవం ప్రకటించినప్పుడు ఖండించండి

కలెక్టర్ల ఆస్తులపై విచారణ జరపమని హైకోర్టులో కేసు వేయలేకనా?

జర్నలిస్టులపై పగబట్టి అక్రమంగా కేసులు పెడితే ఎవరికి లాభం

ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారులను ఏం చేయాలి

మొన్న ధరణి పోర్టల్ నేడు భూభారతి చట్టం అడ్డం పెట్టుకొని దోచుకుంటున్నది ఎవరు

చట్ట ప్రకారం అరెస్టు చేయాల్సింది పోయి బలవంతంగా లాక్కెళ్తే ఎలా?

రాజకీయ నాయకులు మహిళలను దుర్భాషలాడినప్పుడు ఎవరు మాట్లాడరేం

కలెక్టర్ల అక్రమ సంపాదన ఆస్తులపై ఐఏఎస్ ల సంఘం శ్వేత పత్రం విడుదల చేయాలి

యాజమాన్యానికి ఊరట వర్కింగ్ జర్నలిస్టులపై కఠిన చర్యలు

డాక్టర్ బరిగెల శివ






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




- మిగతా 2లో..



హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

అధికారులు తిష్ట వేసుకుని కూర్చున్న చోట రచయితలు మరింత జాగరూకులై వ్యవహరించాలి.వెలుగు ప్రసరించే రచనలు చేస్తేనే చీకటి మాటన జరిగే అన్యాయాలనుంచి అమాయకులను కాపాడగలరు అని మహాశ్వేతాదేవి పలికిన మాటలను ఒక్కసారిగా జ్ఞాపకం చేసుకోవాలని తెలుపుతూ అధికార హోదాను వ్యక్తిగతం అని సంబోధించడం ఏమాత్రం సరికాదని డాక్టర్ బరిగెల శివ అన్నారు.జర్నలిస్టుల అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎన్టీవీ ప్రతినిధుల తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటూ తెలంగాణ రాష్ట్ర కలెక్టర్ల సంఘం తరపున అధ్యక్షులు కే.రామకృష్ణారావు సీనియర్ ఐఏఎస్ అధికారి,తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,మరో అధికారి జయేష్ రంజన్ సీనియర్ ఐఏఎస్ అధికారి రాష్ట్ర ఐఏఎస్ సంఘం సెక్రటరీ హైదరాబాద్ కమిషనర్ ను ఆశ్రయిస్తూ ఐఏఎస్ అధికారుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎన్టీవీ ప్రతినిధులు ఎన్టీవీ జర్నలిస్టులు ఒక మహిళ ఐఏఎస్ అధికారి పట్ల దురుసుగా ప్రచారం చేస్తూ వ్యక్తిగత సామర్థ్యం తన నిజాయితీపై సత్య దూరమైన అంశాలను ప్రచారం చేస్తున్నారంటూ దివి 10/01/2026న వినతి పత్రం - మిగతా 2లో..

## మేడారం జాతరకు 3 కోట్ల మంది..

చరిత్రలో తొలిసారి భారీ ఏర్పాట్లు

కుంభమేళా స్థాయిలో మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లు

రికార్డు స్థాయిలో రూ. 251 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

సుమారు 3 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా

సమాచారం కోసం 'మై మేడారం' వాట్సాప్ చాట్‌బాట్ ప్రారంభం

ట్రాఫిక్ పర్యవేక్షణకు డ్రోన్ల వినియోగం



2

## మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై కథనం


బహిరంగ క్షమాపణ చెప్పిన న్యూస్ ఛానల్

మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిపై వివాదాస్పద కథనం ప్రసారం

తీవ్రంగా స్పందించిన ఐఏఎస్ అధికారుల సంఘం, పోలీసులకు ఫిర్యాదు

ఎన్టీవీతో పాటు పలు డిజిటల్ ఛానళ్లపై ఎఫ్ఐఆర్ నమోదు

క్షమాపణ చెబుతూ ప్రకటన చేసిన ఎన్టీవీ




3

## తెలంగాణలో మరో వ్యక్తిని బలిగొన్న చైనా మాంజా

3

## మహిళా ఐఏఎస్‌పై మీడియాలో కథనం..

తీవ్రంగా స్పందించిన సజ్జనార్

మహిళల ప్రతిష్ఠను దెబ్బతీయడాన్ని ఖండించాలన్న సజ్జనార్

ఉద్దేశపూర్వకంగా దాడులు ఆందోళనకరమని వ్యాఖ్య

వ్యక్తిత్వంపై దాడి అంటే పురోగతిపై దాడి చేసినట్లేనని వ్యాఖ్య



2



## ఐనవోలలో పోలీసుల దురుసుతనం

పండుగ వేళ భక్తులపై మండిపాటు

ప్రశాంతమైన భక్తి పూజలకు భయాందోళనలు

పోలీసులు పెట్టే ఇబ్బందులతో వెనుతిరిగిన వేలాది భక్తులు ?

ఆలయ జూనియర్ అసిస్టెంట్ ప్రధాన కారకుడు అంటున్న భక్తులు

ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తేనే ప్రజలకు మేలు

భక్తుల మనోభావాలను దెబ్బతీయకండి

పోలీసుల ఓవరాక్షన్ కు ఇబ్బందులు పడ్డ భక్తులు ?

2

# పాలన చేతగాని సర్కారు

**పండగ పూట జర్నలిస్టులపై కక్ష సాధింపు సిగ్గుచేటు**
**మీడియా అకాడమీ ఫెడరేషన్ జాతీయ చైర్మన్ ఇసంపల్లి వేణు తీవ్ర విమర్శలు**



**హైదరాబాద్, భీమ్ న్యూస్:-**

పండగ పూట జర్నలిస్టులపై అర్ధరాత్రి అరెస్టులకు దిగడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని మీడియా అకాడమీ ఫెడరేషన్ జాతీయ చైర్మన్ ఇసంపల్లి వేణు తీవ్రంగా విమర్శించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్‌టీవీ జర్నలిస్టులను అర్ధరాత్రి వేళ అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. "మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా?" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లలోకి చొరబడి అర్ధరాత్రి అరెస్టులు చేయడం ద్వారా జర్నలిస్టులను తీవ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. ఎన్‌టీవీ భుజం మీద తుపాకీ పెట్టి మొత్తం మీడియాను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మీడియా ఛానళ్లు, మీడియా హౌసులను తన కట్టడిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. మీడియా ప్రశ్నించడం మానేస్తే అధికారంలో ఉన్నవారు హద్దులు దాటుతారని, అప్పుడు ప్రజలకు గొంతుక లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితి ఎమర్జెన్సీని తలపిస్తోందని తెలిపారు. అరెస్టు చేసిన జర్నలిస్టుల్లో ఒకరైన పరిపూర్ణచారి మూడు రోజులుగా శబరిమలలో లీవులో ఉన్నారని, ఈ ఘటనతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సంబంధం లేని వ్యక్తిని అరెస్టు చేయడం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. "ఇదేనా నీ ప్రజాస్వామ్యం రేవంత్ రెడ్డి?" అంటూ నిలదీశారు. అర్ధరాత్రి కాగానే ముఖ్యమంత్రిలోని అరాచకవాది మేల్కొంటాడని ఎద్దేవా చేశారు. పోలీసులను ప్రైవేట్ సైన్యంగా మార్చుకున్నారని ఆరోపించారు. మహిళా జర్నలిస్టులను సైతం అర్ధరాత్రి అరెస్టు చేయించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని విమర్శించారు. ప్రతిపక్షాలు, ప్రశ్నించే గొంతులపైనే సిట్‌లు వేస్తారా అని ప్రశ్నించారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇసంపల్లి వేణు స్పష్టం చేశారు. ఇది ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని ఆరోపించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకుని ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. మీడియా, డిజిటల్ మీడియాపై సిట్‌లతో ఎవరిని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. "ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన? ఇదేనా ప్రజాస్వామ్య పునరుద్ధరణ?" అంటూ ముఖ్యమంత్రిని నిలదీశారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**అరెస్టుల వివరాలు:**

ఎన్‌టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్లేందుకు హైదరాబాద్ విమానాశ్రయానికి వచ్చిన దొంతు రమేశ్‌ను అక్కడే అదుపులోకి తీసుకోగా, మిగతా ఇద్దరు రిపోర్టర్లను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

# మేడారం జాతరకు 3 కోట్ల మంది..

**చరిత్రలో తొలిసారి భారీ ఏర్పాట్లు**
**కుంభమేళా స్థాయిలో మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లు**
**రికార్డు స్థాయిలో రూ. 251 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**
**సుమారు 3 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా**
**సమాచారం కోసం 'మై మేడారం' వాట్సాప్ చాట్‌బాట్ ప్రారంభం**
**ట్రాఫిక్ పర్యవేక్షణకు డ్రోన్ల వినియోగం**



**మేడారం, జై భీమ్ న్యూస్**

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే ఈ జాతరకు సుమారు 3 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సచివాలయంలో మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ జాతర కోసం రూ. 251 కోట్లు మంజూరు చేశారని మంత్రులు తెలిపారు. భక్తుల రద్దీ, ట్రాఫిక్‌ను పర్యవేక్షించేందుకు డ్రోన్లను ఉపయోగించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జాతర సమాచారం, పార్కింగ్, రూట్ మ్యాప్ వివరాలతో ప్రత్యేక మొబైల్ యాప్, క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రులు జాతర ప్రత్యేక లోగోను ఆవిష్కరించారు. భక్తుల కోసం 'మై మేడారం' పేరుతో ఒక వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా ప్రారంభించారు. 76589 12300 నంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా తెలుగు, హిందీ, ఇంగ్లిషు భాషల్లో జాతరకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. రద్దీ, పార్కింగ్, ఆర్టీసీ బస్సు సౌకర్యం వంటి వివరాలు దీని ద్వారా తెలుసుకోవచ్చు. సీఎం రేవంత్ రెడ్డికి భక్తుల కష్టాలు తెలుసని, అందుకే రాబోయే వందేళ్ల అవసరాలకు సరిపడా శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని మంత్రి సీతక్క గుర్తుచేశారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక నుంచి వచ్చే భక్తుల కోసం సరిహద్దుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# నియంతల పోకడలు నిలువునా ముంచెను

మొదటి పేజీ తరువాయి

ఇవ్వడంతో పోలీస్ అధికారులు క్రైమ్ నెంబర్ 07/2026 అండర్ సెక్షన్ 75 78 79 351(1),3502(2) బిఎన్ఎస్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదుచేసి తదుపరి విచారణ కొరకు సిసిఎస్ అధికారులతో పాటు ఇతర అధికార బలగాలను విచారణ నిమిత్తం కేటాయించగా విచారణ నిమిత్తమ అంటూ పోలీస్ అధికార సిబ్బంది ఎన్టీవీ సీనియర్ జర్నలిస్టు ప్రతినిధులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సరిగ్గా పండుగ రోజున బలవంతంగా, దౌర్జన్యంగా, అరెస్టు చేసి లాక్కెళ్తూ తీవ్ర నేరగాలను పరిగణిస్తున్న విధంగా అక్రమ అరెస్టులు చేసి కస్టడీలోనికి తీసుకోవడం జర్నలిస్టు నియమాలకు పూర్తిగా విరుద్ధమన్నారు. అధికార హోదాలో ఎందరో కలెక్టర్లు ప్రభుత్వ సొమ్ముతోపాటు ప్రజల సొమ్మును అక్రమంగా దోచుకుంటూ కుబేరుల జాబితాలలో చేరిపోతున్నారని వాళ్ళందరిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోగలరా అంటూ సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులు ప్రస్తావిస్తున్న వార్తలలో అధికారులకు అభ్యంతరకరంగా గాని వ్యతిరేకకరంగా గాని అనిపిస్తూ వాళ్ల వాళ్ల మనోభావాలు దెబ్బతింటున్నాయని భావిస్తున్నప్పుడు తక్షణమే పత్రికాముఖంగా వాటిని ఖండిస్తూ ఆయా సంఘాల తరఫున ప్రకటనలు విడుదల చేయడం చట్టపరంగా న్యాయపరంగా తగినటువంటి విధానమని గుర్తు చేశారు. చాలా సందర్భాల్లో పోలీస్ అధికారులపై రాజకీయ నాయకులు ఇతరత్ర ప్రజాసంఘాలు తీవ్రంగా ప్రతిఘటిస్తూ వ్యతిరేకంగా మాట్లాడుతున్న సందర్భాల్లో పోలీస్ అధికారుల సంఘాలు ఎంతో సమయమాన్ని పాటిస్తూ ఖండన రూపంలో పత్రికా ప్రకటనలు విడుదల చేయడం ఎన్నో సందర్భాల్లో చూసామన్నారు. అలాంటిది సమాజం పట్ల వ్యవస్థల పట్ల వ్యవస్థల నిర్మాణం పట్ల అంకితభావంతో పనిచేసే జర్నలిస్టులను పోలీస్ అధికారులచే కఠినంగా శిక్షించాలనుకోవడం దానిని కలెక్టర్ల మనోభావాలకు రుద్దడం అనేది సరైనది కాదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు మహిళా కలెక్టర్లను దూషించిన మాట వాస్తవం కాదా అంటూ సూటిగా ప్రశ్నించారు అప్పుడు అధికారుల మనోభావాలు ఏమైపోయాయంటూ నిలదీశారు. ఏకంగా సీఎం స్థాయి లాంటి రాష్ట్ర ప్రధాన నాయకున్ని జర్నలిస్టు సమాజంపై అక్కసు వెళ్లగకే విధంగా స్పందింప చేయడం అధికారులకు తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా నాయకులపై గాని అధికారులపై గాని జర్నలిస్టులు ఉద్దేశపూర్వకంగా ఎప్పుడు కక్ష సాధింపులకు దిగరనేది పచ్చి వాస్తవమన్నారు. అధికారం ఉంది కదా అని జర్నలిస్టులపై విరుచుకు పడితే కాలం సరైన రీతిలో తప్పకుండా సమాధానం చెబుతుందన్నారు. ఎందరో ఐఏఎస్ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజా సొమ్మును దోచుకుని జైలు జీవితాలను అనుభవించిన సంఘటనలు లెక్కలేనని కలవమన్నారు. మహిళా అధికారులను తోటి ఐఏఎస్ అధికారులు ఎంతోమంది అవహేళనగా మాట్లాడుతూ మహిళ అధికారుల మనోభావాలను అవమానపరిచే విధంగా ప్రధాన పోస్టింగులు దక్కించుకోవడం కోసం సామర్థ్యం కలిగిన మహిళ ఐఏఎస్ అధికారులను అణిచివేయడం లేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను అణిచివేయడం కోసం కావాల్సినన్ని సెక్షన్లను కావలసినన్ని చట్టాలను వినతిపత్రంలో రాసుకున్న ఐఏఎస్ అధికారులు వాళ్ల నిర్వహిస్తున్న విధులలో రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మేలు ఏమిటో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను కాపాడుతాం అంటున్న ఐఏఎస్ అధికారులు భూకబ్జాలలో ఇరుక్కుంటూ వేలకోట్ల రూపాయలు ఎలా సంపాదిస్తున్నారు అంటూ రాష్ట్ర ఐఏఎస్ సంఘం అధికారులను అడిగారు. జర్నలిస్టులు అనేవాళ్లు ప్రజల మనోభావాలకు అనుగుణంగా మాత్రమే పనిచేస్తారనేది ప్రతి అధికారి గుర్తుంచుకోవాలన్నారు అధికారమనేది ఎవరికి శాశ్వతం కాదనేది తప్పకుండా గుర్తుంచుకోవాలన్నారు. పలు సందర్భాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఫలానా "రావు" అని సంబోధించిన సందర్భాలు లేకపోలేదు అన్నారు. మహిళలను గౌరవించుకోవడం తెలంగాణ సంస్కృతి లాంటిదని అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో మహిళల చట్టాలకు విరుద్ధంగా ఎంత మంది షెడ్యూల్ కులాలకు భహూజన వర్గాలకు చెందిన మహిళలను అతి కిరాతకంగా చేరుపుతూ చంపుతున్నారో సీనియర్ ఐఏఎస్ అధికారులైన తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ సంఘం అధికారులకు ఎందుకు పట్టడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర చట్టాలను పకడ్బందీగా అమలుపరచాల్సిన అధికారులు సామాన్య మహిళలకు ఒకన్యాయం ఉన్నత అధికారులకు ఒక న్యాయాన్ని ప్రదర్శించడం సరైదేనా అంటూ సూటిగా అడిగారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఖర్చు చేస్తున్న ప్రజాధనంలో అవినీతి జరిగిన సొమ్మంతా వెలుగులోనికి వచ్చినప్పుడు ఎంతమంది ఐఏఎస్ అధికారులు వాటిలో పాలి భాగస్తులు కావస్తారో వేచి చూడండి అంటూ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ధరణి చట్టం భూభారతి చట్టం అడ్డం పెట్టుకొని రెవెన్యూ మున్సిపల్ రిజిస్ట్రేషన్ శాఖల ద్వారా వేలకోట్ల రూపాయల వ్యాపారాలు జరుగుతున్నాయని ప్రధాన మీడియాతో పాటు సోషల్ మీడియా విపరీతమైన ప్రచారాలు చేస్తున్నప్పుడు స్వయంగా మంత్రి చొరవ తీసుకొని ఫలానా అధికారులపై చర్యలు తీసుకుంటున్నామంటూ బహిరంగంగా ప్రకటనలు చేయడం ఐఏఎస్ అధికారుల సంఘానికి మచ్చ కాదా అంటూ అలాంటప్పుడు వాళ్లను ఉద్యోగంలోకి వెళ్లి ఎందుకు తొలగించడం లేదంటూ నిలదీశారు. కేసు విచారణలో భాగంగా పోలీస్ అధికారులు జర్నలిస్టులను మెడలు పట్టి నెట్టుకెళ్ళడం సరైదేనా అంటూ గుర్తు చేశారు. అక్రమంగా ఆస్తులు సంపాదిస్తూ అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కుంటున్న అధికారుల సంఖ్య ఒకవైపు విచ్చలవిడిగా పెరిగిపోతుంటే అధికారుల మనోభావాలు దెబ్బతింటున్నాయని మహిళా అధికారిని కారణంగా చూపెడుతూ ఐఏఎస్ అధికారుల సంఘం జర్నలిస్టులపై విషపూరితమైన పగను పెంచుకొని అణిచివేస్తామనడం ఇకనైనా మానుకోవాలన్నారు. తప్పనిపిస్తే ఖండించండి లేదంటే బహిరంగంగా క్షమాపణ కోరాలిగాని అధికారం ఉంది కదా అని అక్రమ కేసులు బనాయిస్తూ జైలుకు పంపిస్తాం కఠినంగా శిక్షిస్తాం అని పూనుకుంటే కాలం ప్రతికూలిస్తున్న సమయంలో మీకు కూడా అదే గతి పడుతుందన్నది మర్చిపోవద్దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పుల పాలు చేస్తున్న దానిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది ఎవరో ఐఏఎస్ ల సంఘం గుర్తించి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయం పట్ల ఏమాత్రం స్పందించని రాష్ట్ర జర్నలిస్టు సంఘం ఎవరికోసం పనిచేస్తుందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరిపై ఆధారపడి బ్రతకాల్సిన అవసరం జర్నలిస్టులకు లేదన్నారు. ప్రభుత్వ అధికారుల వలె లక్షల కొద్ది జీతాలు సైడ్ బిజినెస్ లతోపాటు విపరీతమైన లావాదేవీలు కాంట్రాక్ట్ రూపంలో పర్సంటేజీలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి అధికారి స్వల్ప కాలంలో లెక్కలేనంత సొమ్మును పోగు చేసుకుంటున్నారని వాటిపై కూడా విచారణ జరిపించాలని ఐఏఎస్ ల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర డిజిపిని కోరుతూ వినతిపత్రం సమర్పించి నిజాయితీని చాటుకోవాలని సూచించారు. అక్రమంగా అరెస్టు చేయబడిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడం కోసం ప్రజలే ఉద్యమించే పరిస్థితి వస్తుందన్నారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయాలనుకుంటున్న ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఒకవైపు ఉంటే ప్రజాసంఘాలు ఉద్యమకారులు తెలంగాణ ప్రజలు జర్నలిస్టు సంఘాలకు వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటారని ప్రభుత్వం తరఫున అధికారులు గుర్తిస్తే మంచిదన్నారు. జర్నలిస్టులపై ఎంతటి అణిచివేతను ప్రదర్శిస్తే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అంతటి సమాధానం చెప్పబోతున్నారని గుర్తుచేశారు. న్యాయస్థానాలతో పాటు ప్రజా సంఘాలు ఉద్యమకారులు ప్రతిపక్ష పార్టీలు అక్రమంగా అరెస్టైన జర్నలిస్టులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర పేద ప్రజల కోసం పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులను గుండెల్లో పెట్టుకొని కొనియాడుగుతామని గుర్తు చేస్తూ అదే తరుణంలో అధికారం అడ్డం పెట్టుకొని విచ్చలవిడి వికృత చేష్టలకు పాల్పడుతూ ప్రజా సొమ్మును దుర్వినియోగపరుస్తూ అధికార హోదాలో అధికార దుర్వినియోగ జల్సాలకు పాల్పడుతున్న ఏ శాఖకు చెందిన అధికారులనైనా తప్పకుండా ప్రజల ముందు పెడతామంటూ గుర్తు చేశారు.

# మహిళా ఐఏఎస్‌పై మీడియాలో కథనం..

**తీవ్రంగా స్పందించిన సజ్జనార్**
**మహిళల ప్రతిష్ఠను దెబ్బతీయడాన్ని ఖండించాలన్న సజ్జనార్**
**ఉద్దేశపూర్వకంగా దాడులు ఆందోళనకరమని వ్యాఖ్య**
**వ్యక్తిత్వంపై దాడి అంటే పురోగతిపై దాడి చేసినట్లేనని వ్యాఖ్య**

**హైదఅబశ్రీశ్రీరాబాద్, జై భీమ్ న్యూస్**

మహిళల, రాజకీయ నాయకుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇటీవల ఓ మహిళా ఐఏఎస్ అధికారి, ఒక మంత్రిపై మీడియాలో వచ్చిన కథనాలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ, మీడియా ద్వారా మహిళల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను ఖండించాలని కోరారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రజా జీవితంలో మహిళలను అవమానించడం క్రూరత్వమని, మహిళా ఉద్యోగులపై వ్యక్తిగత దూషణలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై దాడి చేయడం అంటే వారి పురోగతిని అడ్డుకోవడమేనని పేర్కొన్నారు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. భవిష్యత్తు అంతా మహిళలదేనని గుర్తెరగాలని ఆయన సూచించారు.

# ఐనవోలలో పోలీసుల దురుసుతనం

**పండుగ వేళ భక్తులపై మండిపాటు**
**ప్రశాంతమైన భక్తి పూజలకు భయాందోళనలు**
**పోలీసులు పెట్టే ఇబ్బందులతో వెనుతిరిగిన వేలాది భక్తులు ?**
**ఆలయ జూనియర్ అసిస్టెంట్ ప్రధాన కారకుడు అంటున్న భక్తులు**
**ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తేనే ప్రజలకు మేలు**
**భక్తుల మనోభావాలను దెబ్బతీయకండి**
**పోలీసుల ఓవరాక్షన్ కు ఇబ్బందులు పడ్డ భక్తులు ?**

**ఐనవోలు జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్రంలో భోగి సంక్రాంతి పండుగలు హిందువుల మనోభావాలకు పెద్ద పీటగా వేస్తూ జరుపుకునే ప్రాముఖ్యమైన పండుగై ఉంటుండగా భక్తకోటి జనానికి ప్రతిరూపమైన దేవాలయంగా పేరుగాంచిన ఐనవోలు మండలంలోని మల్లికార్జున స్వామి దేవాలయం ఎంతో ప్రతిష్టాత్మకతను సంతరించుకొని నిర్వహించబడుతుందని శతకోటి భక్తులు భావిస్తున్నారు. బుధవారం భోగి పండుగ సందర్భంగా లెక్కకు మించిన భక్తులు ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించుకోవడం కోసం వస్తుండగా ఎన్నడూ లేని విధంగా సుమారుగా 430 మంది పోలీస్ సిబ్బందితో కఠోరమైన ఆంక్షలు పెడుతూ ఇద్దరు ఏసీపీలు పలువురు సిఐలు,ఎస్సైలు ఆలయం చుట్టూ భక్తుల రాకపోకలకు పలు విధాలుగా అంతరాయాలు సృష్టించారని పలువురు భావిస్తున్నారు. ఏలాంటి కార్యక్రమంలో నైనా పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించడం అరుదుగా చూస్తూ ఉంటాం కానీ దురుసుగా వ్యవహరించడం సరైనది కాదని భక్తులు అభిప్రాయపడుతున్నారు. పండుగ వేళ ఎన్నో ఆశలతో దేవుని దర్శించుకోవడం కోసం వస్తున్న భక్తులను ఆటంకపరిచే విధంగా ఆలయంలో సంవత్సరాల కాలం పాటు తిష్ట వేసుకున్న జూనియర్ అసిస్టెంట్ అధికారులకు తెలిపిన సూచనలను బట్టి ఎండోమెంట్ అధికారులు పోలీసు అధికారులకు తెలియజేయడంతో పోలీసులు భక్తులకు పలు రకాలుగా అంతరాయాలు కల్పిస్తూ భక్తుల పూజలకు ఆటంకాలు కల్పించారని దానివల్ల చాలామంది భక్తుల మనోభావాలు దెబ్బతిని పూజలు నిర్వహించుకోకుండానే వెనుతిరిగి వెళ్ళినట్లు సమాచారం. ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించే పోలీస్ అధికారులు పోలీసు సిబ్బంది మల్లన్న ఆలయం వద్ద ఏర్పాటుచేసిన బారికేట్స్ భక్తుల పూజలకు తీవ్ర అంతరాయాలు కల్పించాయని భావిస్తున్నారు. ఒకవైపు శాంతి భద్రతలను పరిరక్షించే క్రమంలో తప్పనిసరిగా విధులను కఠినతరం చేయాల్సి ఉందంటూ పోలీసులు ఏర్పాటు చేసిన పరిస్థితుల పరిణామాలు స్పష్టంగా వెల్లడించుకున్నప్పటికిని భక్తులు మాత్రం పోలీసులు ఓవరాక్షన్ నిర్వహించాలని దానివల్ల భక్తుల మనోభావాలపై కఠినతరమైన ఆంక్షలు విధించబడ్డాయని భావిస్తూ నిరుత్సాహంలో వెనుతిరిగి వెళ్ళినట్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా చర్చ సాగుతుంది. అధికారుల తీరు పట్ల అసంతృప్తితో ఉన్న భక్తులు వాళ్లకు వాళ్లే శాంతింప చేసుకుని పూజల నిమిత్తం సమయపాలనను పాటించినట్లు తెలుస్తుంది.



# మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై కథనం

**బహిరంగ క్షమాపణ చెప్పిన న్యూస్ ఛానల్**
**మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిపై వివాదాస్పద కథనం ప్రసారం**
**తీవ్రంగా స్పందించిన ఐఏఎస్ అధికారుల సంఘం, పోలీసులకు ఫిర్యాదు**
**ఎన్టీవీతో పాటు పలు డిజిటల్ ఛానళ్లపై ఎఫ్ఐఆర్ నమోదు**
**క్షమాపణ చెబుతూ ప్రకటన చేసిన ఎన్టీవీ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ఓ మంత్రి, ఓ మహిళా ఐఏఎస్ అధికారికి సంబంధించి ప్రసారం చేసిన వివాదాస్పద కథనంపై ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్ ఎన్టీవీ (టీంఎ) బహిరంగంగా క్షమాపణ చెప్పింది. ఈ కథనం ఓ మహిళా ఐఏఎస్ అధికారిణి ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందని ఐఏఎస్ అధికారుల సంఘం ఆరోపించడంతో పాటు, పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్టీవీ యాజమాన్యం, తమ ప్రసారం వల్ల ఎవరి మనోభావాలు దెబ్బతిన్నా విచారం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నెల 8వ తేదీన ఎన్టీవీ ఛానెల్‌లో ఒక కథనం ప్రసారమైంది. తెలంగాణకు చెందిన ఓ కాంగ్రెస్ మంత్రికి, ఓ మహిళా ఐఏఎస్ అధికారిణికి మధ్య వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయని, ఆ సంబంధాల కారణంగానే ఆమెకు కీలక పోస్టింగులు లభిస్తున్నాయని ఆ కథనంలో పరోక్షంగా ఆరోపించారు. కథనంలో మంత్రి పేరుగానీ, అధికారిణి పేరుగానీ నేరుగా ప్రస్తావించనప్పటికీ, వారిద్దరినీ సులభంగా గుర్తించేలా పరోక్ష సూచనలు ఇచ్చారు. ఈ కథనం ఆ అధికారిణి నైతికతను శంకించేలా ఉందని, ఆమె వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా ఉందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని, ఆయనపై అసత్య ప్రచారం జరుగుతోందని సామాజిక మాధ్యమాల్లో చర్చ మొదలైంది. ఈ ప్రసారాన్ని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రంగా పరిగణించింది. సంఘం నాయకుడు, సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌ను కలిసి అధికారికంగా ఫిర్యాదు చేసింది. ఈ కథనం పూర్తిగా అసత్యమని, నిరాధారమైనదని, ప్రభుత్వ సర్వీసుల్లో పనిచేస్తున్న మహిళల పట్ల సమాజంలో ఒక తిరోగమన ధోరణిని ప్రోత్సహించేలా ఉందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కథనం యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సదరు అధికారిణి సైబర్‌స్టాకింగ్‌కు గురవుతూ తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారని తెలిపారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు జనవరి 12న కేసు నమోదు చేశారు. ఎన్టీవీతో పాటు మరో ఏడు డిజిటల్ మీడియా సంస్థలైన తెలుగు స్క్రైబ్, ఎంఆర్ మీడియా, ప్రైమ్9 తెలంగాణ, పీవీ న్యూస్, సిగ్నల్ టైమ్స్, వోల్గా టైమ్స్, మిర్రర్ టీవీ, టీన్యూస్ తెలుగులపై పరువు నష్టం, మహిళల గౌరవానికి భంగం కలిగించడం వంటి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, జనవరి 13న ఎన్టీవీ ఛానెల్ తన తప్పును అంగీకరించింది. యాజమాన్యం తరఫున ఎడిటర్ ఒక ప్రకటన చేస్తూ, జనవరి 7న ప్రసారమైన తమ కథనం ఏ ఒక్కరి వ్యక్తిత్వాన్ని కించపరిచే ఉద్దేశంతో ప్రసారం చేయలేదని తెలిపారు. “ఒకవేళ మా కథనం ఆ విధంగా అపార్థానికి దారితీసి ఉంటే, అందుకు మేము మనస్ఫూర్తిగా విచారం వ్యక్తం చేస్తున్నాం. ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులంటే మాకు అపారమైన గౌరవం ఉంది” అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. ఒక వీడియో ప్రకటన విడుదల చేసి, తనపై వస్తున్న వదంతులను ఖండించారు. నిరాధారమైన వార్తలను ప్రచారం చేయవద్దని మీడియా సంస్థలను హెచ్చరించారు. మరోవైపు, ఈ ఘటనపై బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వంటి వారు స్పందిస్తూ, మంత్రుల వల్ల ఐఏఎస్ అధికారులకు వేధింపులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఆర్థికంగా లేని కుటుంబాలకు పండుగలు, సాంప్రదాయాలు అనుభవించే పరిస్థితులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

**31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు**





**హన్మకొండ, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు పండుగలు, సంప్రదాయాలను ఆనందంగా నిర్వహించుకునే పరిస్థితులను ప్రభుత్వాలు కల్పించడం లేదని కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (మార్క్సిస్టు) (సీపీఐఎం) జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ విమర్శించారు. 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్, దీన్ దయాళ్ నగర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్. దీప, ఎం. రమాదేవి కూడా హాజరై ప్రసంగించారు. అనాది కాలం నుంచి రైతులు, వ్యవసాయ కూలీలు తమ పంటలను ఇంటి వద్ద భద్రపరుచుకుని, గుమ్మాలు--ముగ్గులతో ఇళ్లను అలంకరించి, చిరుధాన్యాలతో ఆనందంగా పండుగలు జరుపుకుంటూ రాబోయే కాలంలో మంచి రోజులు రావాలని ఆకాంక్షించేవారని వారు గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం పాలకవర్గాలు ప్రజల జీవన విధానాలను గమనించకుండా, మహిళలపై వివక్ష, కుల--వర్గ రాజకీయాల ద్వారా స్వలాభాలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల ప్రతిభను వెలికి తీసే వేదికలుగా నిలుస్తాయని, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే వ్యక్తిత్వ వికాసం, సమాజంపై అవగాహన, మనిషి--మనిషి మధ్య గౌరవం, ఆప్యాయత పెరుగుతాయని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని విజేతలుగా నిలవడమే కాకుండా, ప్రభుత్వాలు--పాలకవర్గాల వైఫల్యాలపై అవగాహన పెంపొందించుకుని విజ్ఞానవంతులుగా ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పండుగలు క్రమంగా కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాజేందర్, బొల్లారం సంపత్, దాసరి నరేష్, రేణిగుంట్ల మల్లయ్య, చందర్, కుమారస్వామి, ఎస్కే లతీఫ్, మనోహర్, నేతగాని భారతి, స్రవంతి, ప్రవళిక, ఎండి రజియా, కల్పన, అఖిల, విమల, నాగమణి, వినయ్, కృష్ణ, ఎండి మైబెల్లి తదితరులు పాల్గొన్నారు. అలాగే ముగ్గుల పోటీల్లో గెలుపొందేందుకు పలువురు అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తెలంగాణలో మరో వ్యక్తిని బలిగొన్న చైనా మాంజా

**సంగారెడ్డిలో చైనా మాంజాకు ఉత్తరప్రదేశ్ వాసి బలి**
**హైదరాబాద్‌లో ఏఎస్సై సహా పలువురికి తీవ్ర గాయాలు**
**మాంజా ఘటనలపై మానవ హక్కుల కమిషన్ తీవ్ర స్పందన**
**నెల రోజుల్లో రూ. 1.68 కోట్ల విలువైన మాంజా స్వాధీనం**
**మాంజా అమ్మినా, కొన్నా జైలు తప్పదని పోలీసుల హెచ్చరిక**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సంక్రాంతి పండుగ వేళ తెలంగాణలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నిషేధిత చైనా మాంజా ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొంది. సంగారెడ్డి జిల్లాలో బుధవారం జరిగిన ఈ దుర్ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అవిదేశ్ (35) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అవిదేశ్ మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తుండగా గాలిపటం దారమైన చైనా మాంజా అతడి మెడకు చుట్టుకుంది. దీంతో గొంతుకు తీవ్రమైన గాయం కావడంతో అధిక రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత కొద్ది వారాలుగా హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆదివారం రామాంతపూర్‌లో ఓ అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సై) మెడకు మాంజా చుట్టుకుని తీవ్రంగా గాయపడ్డారు. ఆయనకు వైద్యులు 10 కుట్లు వేశారు. మంగళవారం మీర్‌పేటలో 70 ఏళ్ల వృద్ధురాలి కాలికి మాంజా చిక్కుకుని గాయాలయ్యాయి. 2024లో హైదరాబాద్‌లోనే మాంజా కారణంగా విశాఖపట్నంకు చెందిన ఆర్మీ జవాన్ కడితాల కోటేశ్వర్ రెడ్డి (30) మరణించిన ఘటన తెలిసిందే. ఈ వరుస ప్రమాదాలపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇమ్మానేని రామారావు అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. నిషేధిత మాంజా అమ్మకాలను అరికట్టడంలో తీసుకుంటున్న చర్యలపై ఫిబ్రవరి 26లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌ను ఆదేశించింది. మరోవైపు, నగరంలో చైనా మాంజా విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత నెల రోజుల్లో 132 కేసులు నమోదు చేసి, రూ. 1.68 కోట్ల విలువైన 8,376 మాంజా రీళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో 200 మందిని అరెస్ట్ చేశారు. నిషేధిత మాంజాను అమ్మినా, కొనుగోలు చేసినా జైలు శిక్ష తప్పదని కమిషనర్ సజ్జనార్ గట్టిగా హెచ్చరించారు.

## నేడు భారత సైన్య దినోత్సవం

**దేశ రక్షణలో వీర సైనికుల త్యాగానికి ఘన నివాళులు**



**న్యూఢిల్లీ/తెలంగాణ, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

దేశ భద్రత కోసం అహర్నిశలు సేవలందిస్తున్న వీర జవాన్లకు గౌరవ సూచకంగా నేడు దేశవ్యాప్తంగా భారత సైన్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తు న్నారు. 1949 జనవరి 15న ఇండియన్ ఆర్మీ కు తొలి భారతీయ సేనాధిపతిగా కే.ఎం. క్యారిప్ప బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతీయులే సైన్యానికి నాయకత్వం వహించడం దేశానికి గర్వకారణమని సైనిక వర్గాలు పేర్కొంటున్నాయి. హిమాలయాల మంచు పర్వతాల నుంచి రాజస్థాన్ ఎడారుల వరకు, అటవీ ప్రాంతాల నుంచి సముద్ర తీరాల వరకు సైనికులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ దేశ సరిహద్దులను కాపాడుతున్నారు. తీవ్ర చలి, మండే ఎండ, వర్షాలు, మంచు తుఫాన్లు వంటి కఠిన వాతావరణ పరిస్థితుల మధ్య కూడా వెనకడుగు వేయకుండా విధులు నిర్వహించడం సైనికుల అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. కుటుంబాలకు దూరంగా, ప్రాణాలకు ముప్పు ఉన్న ప్రాంతాల్లో సేవలందిస్తూ సైనికులు దేశ భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్న సమయంలో సరిహద్దుల్లో తుపాకులతో కాపలాగా నిలిచే జవాన్ల సేవల వల్లే దేశం సురక్షితంగా ఉందని పలువురు ప్రముఖులు కొనియాడారు. 1965, 1971 యుద్ధాలతో పాటు కార్గిల్ వార్ లో భారత సైన్యం చూపిన వీరత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో మంచు పర్వతాల్లో తీవ్ర పరిస్థితుల మధ్య పోరాడి ప్రాణత్యాగం చేసిన జవాన్ల త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తోంది. యుద్ధాలే కాకుండా వరదలు, భూకంపాలు, తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తుల సమయంలోనూ భారత సైన్యం ప్రజలను రక్షించేందుకు ముందుంటుంది. సహాయక చర్యల్లో భాగంగా ఆహారం, నీరు, వైద్య సహాయం అందిస్తూ వేలాది ప్రాణాలను కాపాడుతోంది. ఆర్మీ డే సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, సంఘసంస్థలు సైనికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలను కొనియాడారు. దేశ భద్రతే లక్ష్యంగా అంకితభావంతో పని చేస్తున్న సైనికులకు ప్రతి భారతీయుడు కృతజ్ఞతలు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా“జై జవాన్ -- జై భారతు నినాదంతో దేశవ్యాప్తంగా వీర సైనికులకు ఘన నివాళులు అర్పిస్తున్నారు.

## ఐనవోలు మల్లన్నను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు, బోగి పండగ పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ స్వామి వారిని దర్శించుకున్నారు.మంత్రితో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మోత్సవాలకు హాజరైన మంత్రి కొండ సురేఖకు ఆలయ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి,ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు అందజేసి,తీర్థ--ప్రసాదాలు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత వంటి మౌలిక వసతులు సమృద్ధిగా అందుతున్నాయా లేదా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.అలాగే ఐనవోలు జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్‌స్టాండ్‌ను మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బస్సులో ప్రయాణించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూౌభోగి పర్వదినాన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఐనవోలు ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధి, బ్రహ్మోత్సవాలు, జాతరల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని స్పష్టం చేశారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూౌభోగి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందన్నారు. ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం తెలంగాణకే కాక దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రాచీన శైవక్షేత్రమని తెలిపారు.ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. భోగి పండుగ పాత కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలతో ముందుకు సాగాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు.స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం,శాంతి, సుభిక్షం కలగాలని, వర్ధన్నపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు,ఆలయ కమిటీ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,ఆలయ ఈవో సుధాకర్, కమిటీ సభ్యులు,

## అతివేగం బలితీసుకుంది: హసన్ పర్తి వద్ద టిప్పర్ ఢీకొని పాల వ్యాపారి మృతి

**హసన్ పర్తి, 14 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతంలో జరిగిన ఘోర ప్రమాదంలో ఓ పాల వ్యాపారి ప్రాణాలు కోల్పోయాడు. అతివేగం, నిర్లక్ష్యమే ఈ దుర్ఘటనకు కారణమని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, కేశవాపూర్ గ్రామానికి చెందిన ఈర కుషుడు (38) ప్రతి రోజు మాదిరిగానే పాల సరఫరా కోసం మోటార్ సైకిల్‌పై హనుమకొండకు బయలుదేరాడు. 14 బుధవారం రోజున ఉదయం సుమారు 6 గంటల సమయంలో, హసన్ పర్తి శివారులో జాతీయ రహదారి బ్రిడ్జి దాటిన వెంటనే, నిర్మాణ దశలో ఉన్న సర్వీస్ రోడ్డు నుంచి వచ్చిన టిప్పర్ లారీ (ఆర్.జే 04 జీసీ 3349) అతివేగంగా వచ్చి ఆయన మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. లారీ టైర్ల కింద పడిన కుషుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రి, వరంగల్ మార్చ్యురీకి తరలించారు. లారీని నడిపిన డ్రైవర్ సాహిల్ ఆలం (బీహార్ రాష్ట్రం)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడిపినందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఆగ్రహించిన గ్రామస్తులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. దాదాపు రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోవడంతో మేడారం జాతర భక్తులు, అంబులెన్సులు, సంక్రాంతి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. మృతుడికి భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉండగా, కుటుంబానికి న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. రహదారి విస్తరణ పనుల సమయంలో భద్రతా చర్యలు పాటించకపోవడంపై కూడా విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారం

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహప్రవేశం - ఎమ్మెల్యే నాగరాజు**





**వరంగల్, జనవరి 14 (జై భీమ్ న్యూస్)**

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని, పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన శాతరాశి కవిత--రాజుకుమార్, గడిపి పూజ--శ్రీకాంత్ దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో నిర్మించిన నూతన గృహాలకు బుధవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగరాజు, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాల సమక్షంలో లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గత పాలకులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాట ఇచ్చినట్లుగానే పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. “పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ఇచ్చిన మాటను నెరవేర్చే ప్రభుత్వం ఇదే” అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదాసి అజయ్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సజ్జనార్ కాంగ్రెస్ కండువా కప్పుకో

**మహిళల గౌరవంపై ద్వంద్వ వైఖరి వద్దు**
**హరీష్ రావు ఘాటు విమర్శలు**

**హైద్రాబాద్, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మహిళలకు గౌరవం ఇవ్వాలని, చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని చెబుతున్న వి.సీ. సజ్జనార్ వైఖరిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల అంశంలో కాంగ్రెస్ నాయకులు, అధికార వ్యవస్థ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని ఆయన ఆరోపించారు. హరీష్ రావు మాట్లాడుతూ “ఈరోజు ఒక మహిళపై నిందలు వేస్తారా? మహిళల గౌరవాన్ని కాపాడాల్సిందేనంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. అయితే, ఆనాడు కేటీఆర్ గారిపై కొండా సురేఖ అసభ్యకరమైన, దిగజారిన వ్యాఖ్యలు చేసినప్పుడు మీ చట్టం ఎక్కడికి పోయింది?” అని ప్రశ్నించారు. ఆ ఘటనలో బాధపడింది కూడా ఒక మహిళేనని ఆయన గుర్తుచేశారు. “అప్పట్లో మహిళా గౌరవం గుర్తుకు రాలేదా? అప్పుడు చట్టం ఎందుకు నిద్రపోయింది? ఇప్పుడు మాత్రం నైతికత, చట్టం అంటూ ఉపన్యాసాలా?” అంటూ హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయ ప్రయోజనాలకే మహిళా గౌరవమా?**



మహిళల గౌరవాన్ని రాజకీయ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడం దారుణమని హరీష్ రావు విమర్శించారు. “మహిళల గౌరవం అన్నది పార్టీని చూసి మారేదా? వ్యక్తిని చూసి మారేదా? చట్టం అందరికీ సమానంగా ఉండాలి. ఒకరి విషయంలో నిద్రపోయి, మరొకరి విషయంలో హడావుడి చేస్తే ప్రజలు మౌనంగా ఉండరు” అని హెచ్చరించారు.

**కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు**

కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మహిళల పేరుతో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని, కానీ నిజమైన సందర్భాల్లో మాత్రం మౌనం పాటిస్తున్నారని ఆయన ఆరోపించారు.

“మాటల్లో మహిళల గౌరవం, పనుల్లో మాత్రం రాజకీయ పక్షపాతం. ఇదే కాంగ్రెస్ అసలు స్వరూపం” అని విమర్శించారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మహిళా గౌరవం, చట్ట అమలు, రాజకీయ నైతికత అంశాలు కేంద్రబిందువుగా మారాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వాగ్వాదం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కక్షపూరిత కాంగ్రెస్ పాలన - ప్రజా పాలన కాదు : బీఆర్ఎస్ నేతలు

**హనుమకొండ, 14 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**




కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా, ప్రతీకార చర్యలతో పాలన కొనసాగిస్తోందని బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. హనుమకొండ జిల్లా బాలసముద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా, రాజకీయ ప్రతీకారాలకే పరిమితమైందని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫొటోల మార్ఫింగ్ అంశాన్ని సాకుగా చూపుతూ, మంత్రులపై వార్తలు రాసినందుకే జర్నలిస్టులను అర్ధరాత్రి వేళ నోటీసులు లేకుండా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఇదే సమయంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఫొటోలను మార్ఫింగ్ చేసిన కాంగ్రెస్ నాయకులపై మాత్రం చర్యలు తీసుకోకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలను భరించలేక గొంతులను అణిచివేస్తోందని దుయ్యబట్టారు. 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు జిల్లాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలను తెరపైకి తీసుకొస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని మండిపడ్డారు. పెన్షనర్లకు పెన్షన్ పెంపు హామీ నెరవేర్చలేదని, రైతుబంధు సక్రమంగా ఇవ్వకపోవడంతో పాటు బోనస్ కూడా బోగస్‌గా మారిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేశారని దాస్యం వినయ్ భాస్కర్ గుర్తు చేశారు. జిల్లాల ఏర్పాటు వల్ల ప్రజలకు అధికారులు దగ్గరయ్యారని, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనరెడ్డి చారీ మాట్లాడుతూ, జిల్లాల పునర్విభజన పేరుతో ఎలాంటి మార్పులు చేసినా బీఆర్ఎస్ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ దూరదృష్టితో స్థానికుల ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా పటిష్టమైన జోనల్ వ్యవస్థ ఏర్పాటు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మేడారం జాతర ఏర్పాట్లలో తీవ్ర గందరగోళం నెలకొందని, జాతరకు సరిపడా నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదని, పూర్తిగా ప్రతీకార పాలనగా మారిందని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు సోదా కిరణ్, చెన్నం మధు, ఇమ్మడి రాజు, ఎండీ నయీమొద్దీన్, శోభన్, సల్వాజీ రవీందర్ రావు, పానుగంటి శ్రీధర్, జుబేర్, ఎండీ గౌస్ ఖాన్, ఏలిషా, సౌరం రఘు, సంపతి రఘు, ఎస్కే మహిమూద్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి స్నేహిత్, జేకే తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్






**రూ.16 లక్షల విలువైన బంగారు-వెండి నగలు స్వాధీనం చేసిన సీసీఎస్, కేయూసీ పోలీసులు**

**వరంగల్, 14 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

పట్టపగలు ఇండ్ల తాళాలు పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను వరంగల్ సీసీఎస్ (సీసీఎస్) మరియు కేయూసీ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.16 లక్షల విలువైన 15 తులాల బంగారు నగలు, 5.5 తులాల వెండి నగలు, అలాగే రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టు అయిన నిందితులు ఫెరోజ్ షేక్ (37), సుక్ చంద్ (33), యామీన్ (36)గా గుర్తించారు. వీరంతా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముర్షిదాబాద్ జిల్లా, బేలదంగా తాలూకా, ముజ్‌పార్ గ్రామానికి చెందినవారు. ఈ కేసులో మరో నిందితుడు ఫెరోజ్ షేక్ (24) పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, నిందితులు మద్యం, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి, తమ జల్సాల కోసం సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పట్టపగలు ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తున్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లను గమనించి, ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలు, నగదును దొంగిలించి వాటిని అమ్ముకుని జీవనం సాగిస్తున్నారని పోలీసులు తెలిపారు. నిందితులకు ఇప్పటికే పాత నేర చరిత్ర ఉందని వెల్లడించారు. గతంలో పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాల్లోనూ వీరు దొంగతనాలకు పాల్పడి ఆయా రాష్ట్రాల పోలీసుల చేత అరెస్టై జైలుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. రెండు నెలల క్రితం పశ్చిమ బెంగాల్‌లో జైలు నుంచి విడుదలైన అనంతరం, ఒక ముఠాగా ఏర్పడి తెలంగాణలో దొంగతనాలు చేయాలని పథకం రచించినట్లు విచారణలో తేలింది. ఆ పథకం ప్రకారం 2025 డిసెంబర్ 17న హనుమకొండలోని కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిమళ కాలనీ, సప్తగిరి కాలనీల్లో రెండు ఇళ్ల తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలు, నగదు దొంగిలించారు. అనంతరం డిసెంబర్ చివరలో మరోసారి హనుమకొండకు వచ్చి దొంగతనాలకు ప్రయత్నించినా అవకాశం దొరకక తిరిగి వెళ్లిపోయారు. మళ్లీ 2026 జనవరి 10న హనుమకొండ గోపాలపురం, శివసాయి కాలనీలో పట్టపగలు ఒక ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 15 తులాల బంగారు నగలు, 5 తులాల వెండి నగలు, కొంత నగదు ఎత్తుకెళ్లారు. ఈ వరుస దొంగతనాలను సీరియస్‌గా తీసుకున్న గౌరవ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, దార కవిత పర్యవేక్షణలో అడిషనల్ డీసీపీ క్రైమ్ బాలస్వామి, ఏసీపీ క్రైమ్ పి. సదయ్య, హనుమకొండ ఇన్‌చార్జ్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు, నిందితులు మళ్లీ దొంగతనాల కోసం కేయూసి జంక్షన్ వద్దకు వచ్చినట్లు సమాచారం అందడంతో అక్కడ వాహనాల తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు చేసిన దొంగతనాలను ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి దొంగిలించిన నగలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, కేయూసి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్.నం.14/2026, 669/2025, 670/2025 (సెక్షన్లు 331(3), 305(ఎ) బిఎన్ఎస్) కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ, కేయూసీ ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్, ఐటీ కోర్ టీమ్ ఏఏఓ ఎమ్‌డీ సల్మాన్ పాషా, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రశంసించినట్లు దార కవిత తెలిపారు.

# 18న సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేక దృష్టి

**ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతిబింబంగా ల్యాండ్‌స్కేపింగ్**
**క్యూ లైన్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయాలి**

**మేడారం, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో, జాతర పనుల పురోగతిని మంత్రి సీతక్క స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందుకు సంబంధించి బుధవారం ఆమె మేడారం గద్దెల ప్రాంగణం చుట్టూ కొనసాగుతున్న ల్యాండ్‌స్కేపింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆదివాసీ--గిరిజన సంప్రదాయాలు ప్రతిబింబించేలా ల్యాండ్‌స్కేపింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో ఔషధ వనమూలికలు, ఇప్ప పువ్వు వంటి సంప్రదాయానికి ప్రాధాన్యమైన మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. ఈ మొక్కలను మంత్రి సీతక్కతో పాటు జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ప్రత్యేకంగా ఎంపిక చేసినట్లు వివరించారు. ల్యాండ్‌స్కేపింగ్ పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా సమీపంలో నిర్మాణంలో ఉన్న క్యూ లైన్ కాంప్లెక్స్ పనులను మంత్రి పరిశీలించారు. భక్తుల సౌకర్యాల దృష్ట్యా పనుల్లో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఈ ఓ వీరస్వామి, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సందర్భంగా ఆధ్యాత్మిక-సామాజిక కార్యక్రమాలు





**ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దర్శనరౌ తొర్రూరులో ముగ్గుల పోటీలు, 1000 హెల్మెట్ల పంపిణీ**

**వరంగల్ జిల్లా / మహబూబాబాద్ జిల్లా, 14 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా ఐనవోలు మండలంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో సామాజిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భోగి పండుగ ఉత్సవాల సందర్భంగా ఐనవోలు మండలంలోని ప్రసిద్ధ ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి టెంపుల్ లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జిల్లా, మండల, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అదే రోజు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల బహుమతి ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు, పోటీల్లో పాల్గొని గెలుపొందిన యువతులు, మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. 420 హామీలు, బోగస్ గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. విద్యార్థులకు ఉచిత స్కూటీలు ఇస్తామని చెప్పి హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో సుమారు 1000 హెల్మెట్లను పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాల నుంచి తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలో భద్రతా స్పృహ పెంపొందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా, మండల, మున్సిపాలిటీ స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు, యువతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# మేడారంలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

**జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర**



**మేడారం, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మేడారం జాతర నిర్వహణను దృష్టిలో ఉంచుకుని మేడారం ప్రాంతంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర తెలిపారు. జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మేడారం పరిసర ప్రాంతాల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, రహదారులు, యాత్రికుల బస ప్రాంతాల్లో నిరంతర పరిశుభ్రత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణ, వ్యర్థాల సేకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తూ రోజంతా శుభ్రత పనులు కొనసాగిస్తున్నారని చెప్పారు. ప్రజలు చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని, పరిశుభ్రతను కాపాడడంలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జాతర ముగిసే వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర స్పష్టం చేశారు.

# కుంభకోణాల డబ్బులే కేసీఆర్ కుటుంబ పంచాయితీకి మూలం

**మంత్రి జి. వివేక్ వెంకటస్వామి**



**మందమర్రి, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుంభకోణాల ద్వారా కూడబెట్టుకున్న డబ్బుల కోసమే ఆయన కుటుంబంలో అంతర్గత పంచాయితీ మొదలైందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పలేక తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. బుధవారం మందమర్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై తాను మొదటి నుంచే ఆరోపణలు చేస్తూ వచ్చానని, అవే ఇప్పుడు నిజమవుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ, ఆ అంశంపై కేసీఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా తానే ముందుండి పోరాడినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కవిత వ్యాఖ్యలే ఆ పార్టీ భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరగబోయే ఏ ఎన్నికలైనా కాంగ్రెస్‌దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ప్రయాణ సౌకర్యం దృష్ట్యా మందమర్రి పట్టణానికి కొత్త బస్సును ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం కొంతదూరం బస్సులో ప్రయాణించి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, తహసీల్దార్ సతీష్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పి. రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. మందమర్రి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. పట్టణంలోని దీపక్‌నగర్‌లో కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించిన ఆయన, మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఆర్‌నగర్‌లో 15వ పట్టణ ప్రగతి ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో శ్మశానవాటిక, అంతర్గత రహదారి, వెయిటింగ్ హాల్, డ్రెస్సింగ్ రూంల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా దివంగత తండ్రి వెంకటస్వామి స్మారకంగా ఏర్పాటు చేసిన 'కాకా మెమోరియల్' ద్వారా క్రికెట్ క్రీడాకారులకు చేయూతనిస్తామని మంత్రి వివరించారు. రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన కాకా మెమోరియల్ టీ20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం

**- జట్టి యుగేందర్ నాయకత్వాన్ని - ప్రశంసించిన ఎమ్మెల్యే**



**హైదరాబాద్, 14 జనవరి 2026 (జై భీమ్ న్యూస్):**

యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు జట్టి యుగేందర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆయన ఎదుగుదల, కలుపుగోలుతనం, నాయకత్వ లక్షణాలపై విస్తృతంగా ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జట్టి యుగేందర్ యువతలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నాయకుడని, పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ భారత జాతీయ కాంగ్రెస్ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. జట్టి యుగేందర్ రాజకీయాల్లోకి రావడం పదవుల కోసం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే ఆయన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యువతను సంఘటితం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రతి ఉద్యమంలో ముందుండి పోరాడే తత్వమే ఆయన నాయకత్వానికి ప్రధాన బలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే, హాసన్‌పర్తి మండలంతో పాటు పరిసర గ్రామాల్లో యువత సమస్యలు, రైతు సమస్యలు, నిరుద్యోగ అంశాలపై యుగేందర్ ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. "ప్రజలతో మమేకమై పని చేసే నాయకులే రేపటి రోజుల్లో పార్టీకి బలంగా నిలుస్తారు. ఆ దిశగా జట్టి యుగేందర్ అడుగులు వేస్తున్నారు" అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని, అలాంటి సమయంలో యుగేందర్ లాంటి యువ నాయకులు ముందుండటం కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని ఇస్తుందని అన్నారు. భవిష్యత్తులో యుగేందర్ ఇంకా పెద్ద బాధ్యతలు చేపట్టి, పార్టీకి మరియు ప్రజలకు మరింత సేవ చేసే స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అంటూ ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ వ్యాఖ్యలు కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. జట్టి యుగేందర్ నాయకత్వంపై ఎమ్మెల్యే చేసిన ప్రశంసలు యువతలో మరింత ప్రేరణగా నిలిచాయి.

# కేసీఆర్‌ను విమర్శించడానికి మేం అవసరం లేదు.. ఆమె చాలు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని ఆరోపణ**

**కేసీఆర్ చేసిన అప్పులను తీరుస్తున్నామన్న మంత్రి**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శించేందుకు తాము అవసరం లేదని, ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సరిపోతారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే, వాటిని తమ ప్రభుత్వం తీర్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. అప్పులు తీరుస్తూనే రాష్ట్ర అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా, రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. కేసీఆర్ మాత్రం ఏదో ఒకరోజు మాత్రమే పనుల కోసం సమయం కేటాయించారని విమర్శించారు. అందుకే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. వివిధ పథకాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. మరో ఇరవై రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని, ఆ ఎన్నికల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు లేని పార్టీలకు ఓటు వేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు. పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలిచామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెబుతున్నారని, పార్టీ గుర్తుతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు.

# హైదరాబాద్‌లోని కార్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం

**అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించిన సిబ్బంది, స్థానికులు**

**మంటలను అదుపులోకి తెచ్చేందుకు రెండు ఫైరింజన్లతో ప్రయత్నం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సికింద్రాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అల్వాల్‌లోని ట్రూ వ్యాల్యూ కార్ల షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే స్పందించిన కార్ల షోరూం సిబ్బంది, స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. తక్షణమే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రెండు ఫైరింజన్ల సహాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా నల్లటి పొగతో కమ్ముకుపోయింది. ఈ దుర్ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగనప్పటికీ, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ఎన్‌టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్



**హుజురాబాద్, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మీడియా రంగంలో దశాబ్దాల అనుభవం ఉన్న ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను సిట్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కేంద్రం నుంచి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రమ అరెస్టులు పూర్తిగా అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వచ్చిన కథనంపై ఎలాంటి ప్రాథమిక విచారణ చేయకుండా, చట్ట ప్రకారం ఇవ్వాల్సిన 41ఎ నోటీసులు కూడా ఇవ్వకుండానే జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్‌లను అరెస్టు చేయడం వెనుక భారీ కుట్ర దాగి ఉందన్నారు. మీడియాలో వెలువడే కథనాలకు సంబంధిత సంస్థ యాజమాన్యం, ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసిన ఆయన, సంస్థలో పనిచేసే జర్నలిస్టులనే బాధ్యులుగా చేస్తూ అరెస్టులు చేయడం పోలీసుల అతి ఉత్సాహానికి నిదర్శనమని విమర్శించారు. 30 ఏళ్లకు పైగా జర్నలిజంలో ఉన్నవారిని, తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నవారిని లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గమని ఆరోపించారు. ఇది మొత్తం జర్నలిస్టు సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నమని పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పోలీసుల ఏకపక్ష చర్యలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించిన ఆయన, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

## దయాకర్ రావుతో మాకు ఎలాంటి సంబంధం లేదు

### రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి



**రాయపర్తి, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

రాయపర్తి గ్రామంలో ఇటీవల నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బహుమతి కార్యక్రమానికి తన హాజరును రాజకీయంగా మలుపు తిప్పే ప్రయత్నాలను రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సహేంద్ర భిక్షపతి మాట్లాడుతూ, దయాకర్ రావు ఎవరో తమకు సంబంధం లేదని స్పష్టంగా తెలిపారు. ఎవరి ఆదేశాల మేరకు తాను కార్యక్రమానికి హాజరయ్యానని ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. స్థానిక సర్పంచ్‌గా తన పరిధిలో జరిగే కార్యక్రమాల్లో భాగంగా రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బహుమతి కార్యక్రమానికి హాజరైనట్లు వెల్లడించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహించిన యువకులకు, ఒక దాతగా నెట్‌లు, బ్యాట్లు అందజేశానని తెలిపారు. అంతేగాని, ఎలాంటి రాజకీయ నాయకుల అడుగుజాడల్లో తాను నడవలేదని, భవిష్యత్తులో కూడా నడవనని స్పష్టం చేశారు. రాయపర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నామని, గ్రామ యువత క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించడమే లక్ష్యమని సర్పంచ్ సహేంద్ర భిక్షపతి తెలిపారు. ఈ విషయంలో రాజకీయ రంగు పులుమడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు.

## తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

### సీఎం రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యల నేపథ్యంలో తలసానిపై కేసు నమోదు
### ఎస్సార్ నగర్ పీఎస్‌లో కాంగ్రెస్ నేత రవి కిరణ్ ఫిర్యాదు
### జీహెచ్ఎంసీ డివిజన్ల విభజనపై మొదలైన రాజకీయ దుమారం
### ఆవేశంలో అన్నానంటూ వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న తలసాని
### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, సనత్‌నగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసు నమోదైంది. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నేత రవి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌లోని ఎస్సార్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తలసాని మాట్లాడారు. "సికింద్రాబాద్‌ను ముక్కలు చేయాలని చూస్తే నిన్ను ముక్కలు చేస్తాం" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు, తలసాని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వివాదం ముదరడంతో తలసాని శ్రీనివాస్ యాదవ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. కేవలం ఆవేశంలోనే ఆ మాటలు అన్నానని, ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని వివరణ ఇచ్చారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారిని తాను గౌరవిస్తానని తెలిపారు. అయినప్పటికీ, కాంగ్రెస్ నేత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. జీహెచ్ఎంసీ విభజనను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపడతామని తలసాని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# లక్కీ డ్రా - అదృష్టమా..? మోసమా..?

### రాజ్యమేలుతున్న లక్కీడ్రాల వ్యాపారరౌ కుపాన్‌ల దందాతో ప్రజల జేబులపై దాడి
### అనుమతుల్లేని లక్కీడ్రాలపై ఎవరి కనుసన్నలు?
### అదృష్టం పేరుతో ఆశలు అమ్ముతున్న వ్యాపారం
### ప్రజల నమ్మకమే పెట్టుబడి... నియంత్రణలేని లక్కీడ్రాల దందా
### గెలుపు ఆశ చూపి జేబులు ఖాళీ చేస్తున్న కుపాన్ వ్యాపారం - చట్టాల పర్యవేక్షణ ఎక్కడ?

**హైద్రాబాద్, 14 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**




వరంగల్ నగరంలో లక్కీ డ్రాల పేరుతో సాగుతున్న కుపాన్‌ల వ్యాపారం నేడు రాజ్యమేలుతోంది. అడుగడుగునా లక్కీ డ్రా బోర్డులు దర్శనమిస్తూ, చిన్న కిరాణా దుకాణం నుంచి భారీ షోరూమ్‌ల వరకు "కారు గెలుచుకోండి౦ బంగారం పొందండి౦ లక్షల రూపాయల బహుమతులు" అంటూ ఆకర్షణీయ ప్రకటనలతో వినియోగదారులను మభ్యపెడుతున్నారు. మొదటివరకు ఇవన్నీ సాధారణ వ్యాపార ప్రచారాల్లా కనిపించినా, లోతుగా పరిశీలిస్తే ఇది ఒక వ్యవస్థీకృత కుపాన్ దందాగా మారిందన్న అనుమానాలు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. లక్కీ డ్రా అనేది వినియోగదారులను ఆకర్షించేందుకు చేపట్టే మార్కెటింగ్ విధానమని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ, వాస్తవంలో ఇది లాటరీ తరహా వ్యవహారంగా మారుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గెలుపు ఆశను చూపించి ప్రజల నుంచి అవసరానికి మించి కొనుగోళ్లు చేయించడం, చివరకు ఏమీ దక్కక మోసపోవడం---ఇదే ఈ వ్యాపారం వెనుక ఉన్న అసలు రూపమని పలువురు విమర్శిస్తున్నారు. ప్రత్యేకంగా సంక్రాంతి వంటి పండుగల వేళ ఈ కుపాన్ దందా మరింత ఊపందుకుంటోంది. ఒక వస్తువు కొనాలంటే మరో కుపాన్, ఇంకో ఆఫర్ అంటూ వినియోగదారుల జేబులు ఖాళీ చేయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరం నడిబొడ్డున చిన్న దుకాణాల నుంచి పెద్ద షోరూమ్‌ల వరకు లక్షల కొద్దీ కూపన్లు విక్రయమవుతుండగా, భారీగా డబ్బు చక్కర్లు కొడుతోందని విమర్శకులు చెబుతున్నారు. ఈ మొత్తం వ్యవహారం ప్రజల అదృష్టంపై ఆశను పెట్టుకుని నడిచే వ్యాపారంగా మారిందన్న భావన బలపడుతోంది. వరంగల్‌లో లక్కీ డ్రాలు ఇంత విపరీతంగా పెరిగిపోవడానికి వ్యాపార పోటీ, ప్రజల్లో "ఒక్కసారి అదృష్టం పరీక్షించుకుందాం" అన్న ఆశను రెచ్చగొట్టడం, సంబంధిత శాఖల పర్యవేక్షణ లోపించడం, అలాగే "ఎవరు అడగరౌ ఎవరు పట్టించుకోరు" అన్న ధైర్యమే ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. నియంత్రణ లేకుండా సాగుతున్న ఈ కార్యక్రమాలు చట్టబద్ధతపై తీవ్రమైన సందేహాలను కలిగిస్తున్నాయి. ఇక్కడ అసలు కీలకమైన ప్రశ్న ఒక్కటే---ఈ లక్కీ డ్రాలకు పోలీస్, ప్రభుత్వ అనుమతులున్నాయా? చట్టపరంగా లాటరీలు లేదా అదృష్ట ఆధారిత ఆటలు నిర్వహించాలంటే ప్రభుత్వ, పోలీస్ శాఖల అనుమతి తప్పనిసరి. కానీ నగరంలో జరుగుతున్న చాలా లక్కీ డ్రాలకు సంబంధించి స్పష్టమైన అనుమతులు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. బహుమతుల పూర్తి వివరాలు వెల్లడించకపోవడం, విజేతల జాబితాను బహిర్గతం చేయకపోవడం, డ్రా నిజంగా జరుగుతుందా? లేక కేవలం పేరు కోసం నిర్వహిస్తున్నారా? అన్న అనుమానాలు ప్రజల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. ఈ కుపాన్ దందా వల్ల సామాన్య ప్రజలకు లాభం కంటే నష్టమే ఎక్కువగా కనిపిస్తోంది. గెలుపు ఆశలో అవసరానికి మించి ఖర్చు చేయడం, చివరకు ఏమీ దక్కక ఆర్థికంగా నష్టపోవడం, బహుమతులు కొద్ది మందికే పరిమితం కావడం వంటి అంశాలు ప్రజలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. మరోవైపు పన్నులు, ఫీజులు లేకుండా సాగుతున్న ఈ వ్యాపారం వల్ల ప్రభుత్వానికి కూడా గణనీయమైన ఆదాయ నష్టం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి. అంటే ఈ మొత్తం వ్యవహారంలో ప్రజలకు నష్టం, ప్రభుత్వానికి నష్టం–లాభం మాత్రం కొందరు వ్యాపారులకే అన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఇంత జరుగుతున్నా వాణిజ్య శాఖ, మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖల పర్యవేక్షణ ఎక్కడుందన్న ప్రశ్న ప్రజల్లో తీవ్రంగా ప్రతిధ్వనిస్తోంది. ఫిర్యాదులు వచ్చినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? లేక అన్నీ తెలిసే చూస్తూ ఊరుకుంటున్నారా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. బహిరంగంగా జరుగుతున్న ఈ దందాకు అతీతులెవరు? అన్న ప్రశ్న నగరమంతా మార్మోగుతోంది. ఇది కేవలం ఒక వ్యాపార కథ కాదు---ఇది ప్రజల డబ్బు, వారి నమ్మకం, చట్ట పరిరక్షణతో ముడిపడిన తీవ్రమైన సమస్య. ఇది కేవలం ఒక కథనం కాదౌ ఇది ప్రజల గొంతు. లక్కీ డ్రా పేరుతో రాజ్యమేలుతున్న మోసాలకు చెక్ పెట్టే బాధ్యత ప్రభుత్వానిదే. ప్రజల ప్రయోజనం, చట్ట పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాల్సిన సమయం వచ్చిందని వరంగల్ ప్రజలు స్పష్టంగా కోరుతున్నారు.

# వీధి కుక్కలపై విషప్రయోగం..

### 600 ప్రాణాల బలి : కామారెడ్డిలో కలకలం

**హైద్రాబాద్, 14 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న అమానుష ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్వంచ మండల కేంద్రంతో పాటు ఫరీద్‌పేట్, బండారం ఈశ్వర్‌పల్లి, భవానిపేట్, వాడి గ్రామాల్లో 600కు పైగా వీధి కుక్కలను విషం పెట్టి చంపేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ దారుణ ఘటన జంతు ప్రేమికులను, జంతు హక్కుల కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. స్థానికుల కథనం ప్రకారం, వీధి కుక్కల బెడద పేరుతో ముందుగానే ప్రణాళికాబద్ధంగా విషం కలిపిన ఆహారాన్ని గ్రామాల్లో వేసినట్లు తెలుస్తోంది. ఈ చర్యల్లో ఇటీవల ఎన్నికైన సర్పంచుల పర్యవేక్షణ ఉన్నట్లు ఆరోపణలు రావడం మరింత సంచలనంగా మారింది. విషం తిన్న కుక్కలు కొద్ది సేపట్లోనే విలవిల్లాడుతూ మృతి చెందగా, వాటిని రాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన వెలుగులోకి రాగానే జంతు హక్కుల కార్యకర్తలు మూల రజని, అనపోలు అనిత, భాను ప్రకాష్, గోవర్ధన్ తదితరులు మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో భారత జంతు సంరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్దయగా సామూహిక హత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా, కుక్కలను పూడ్చిపెట్టినట్లు అనుమానిస్తున్న ప్రాంతాలను గుర్తించి పోలీసులు పంచనామా నిర్వహించారు. గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తూ, విషం ఎవరు సరఫరా చేశారు? ఈ చర్యలకు ఆదేశాలు ఎవరు ఇచ్చారు? అన్న కోణాల్లో విచారణ కొనసాగుతోంది. బాధ్యులు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటనపై జంతు సంక్షేమ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. వీధి కుక్కల సమస్యకు పరిష్కారం విషప్రయోగం కాదని, చట్టబద్ధంగా స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి మార్గాలు ఉన్నప్పటికీ వాటిని విస్మరించి అమానుష చర్యలకు పాల్పడ్డారని వారు విమర్శించారు. బాధ్యులపై కఠిన శిక్షలు విధించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కల సమస్యను అడ్డుపెట్టుకుని ఇలాంటి దారుణాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనలో నిజానిజాలు వెలుగులోకి వచ్చి, దోషులకు కఠిన శిక్ష పడితేనే న్యాయం జరిగిందని జంతు ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనతో తెలంగాణలో జంతు సంరక్షణ చట్టాల అమలు తీరుపై మరోసారి పెద్ద చర్చ మొదలైంది...

# కూకట్‌పల్లి నల్లచెరువులో గాలిపటం ఎగరేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్





### కూకట్‌పల్లి నల్లచెరువులో ఘనంగా కైట్ ఫెస్టివల్
### పతంగి ఎగరేసి వేడుకలు ప్రారంభించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
### కబ్జాల నుంచి చెరువును విడిపించి 30 ఎకరాలకు విస్తరించామని వెల్లడి
### నగరంలో మరో 14 చెరువులను అభివృద్ధి చేస్తామని ప్రకటన
### హైడ్రా, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కూకట్‌పల్లిలోని నల్లచెరువు వద్ద బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. ఒకప్పుడు మురికి, దుర్గంధంతో నిండిన ఈ ప్రాంతం ఇప్పుడు పతంగుల పండుగతో సందడిగా మారింది. స్థానికుల ఆహ్వానం మేరకు ఈ కైట్ ఫెస్టివల్‌కు ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, స్వయంగా పతంగి ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. పిల్లలు, యువకులతో కలిసిపోయి ఉత్సాహంగా పతంగిని గాలిలోకి వదిలిన ఆయన, తన బాల్య, యవ్వన స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, "2024 సెప్టెంబరులో చెరువు విస్తరణ పనులు ప్రారంభించినప్పుడు ఇక్కడ తీవ్ర నిరసనలు ఎదుర్కొన్నాం. కానీ ఈ రోజు ఇక్కడి ప్రజల ముఖాల్లో ఆనందం, పండుగ వాతావరణం చూడటం ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నారు. కబ్జాల కారణంగా 16 ఎకరాలకు కుంచించుకుపోయిన నల్లచెరువును, పూడికతీత పనులు చేపట్టి ఏకంగా 30 ఎకరాలకు విస్తరించామని తెలిపారు. దాదాపు 10 అడుగుల లోతు పేరుకుపోయిన పూడికను తొలగించి, చెరువు లోతు పెంచడం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని వివరించారు. "కేవలం పైపై మెరుగులు దిద్దడం కాదు, చెరువుల అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపించాం. ఇప్పుడు ఈ చెరువును చూస్తుంటే ఎంతో ఆహ్లాదంగా ఉంది. 5 కిలోమీటర్ల దూరం నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వాకింగ్ కోసం వస్తున్నారని తెలిసి చాలా ఆనందించాను" అని అన్నారు. త్వరలోనే ఈ చెరువు వద్ద షటిల్ కోర్టు, కమ్యూనిటీ హాల్, యోగా కేంద్రం, సైకిల్ ట్రాక్, పికిల్ బాల్ వంటి క్రీడా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని, వీటన్నింటినీ ప్రజలు ఉచితంగా వినియోగించుకోవచ్చని రంగనాథ్ హామీ ఇచ్చారు. హైడ్రా ఆధ్వర్యంలో మొదటి విడతలో 6 చెరువుల అభివృద్ధి చేపట్టగా, ఇప్పటికే బతుకమ్మకుంటను ప్రారంభించామని, మరో 3 చెరువులను ఫిబ్రవరిలోగా ప్రారంభిస్తామని చెప్పారు. వీటికి అదనంగా మరో 14 చెరువులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, త్వరలోనే ఆ పనులు కూడా మొదలుపెడతామని ప్రకటించారు. నగరంలో వంద చెరువులను అభివృద్ధి చేస్తే వరదలను నియంత్రించవచ్చని, భూగర్భ జలాలు పెరిగి మంచి నీరు అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చెరువు అభివృద్ధి పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. "చెరువును ఈ స్థాయిలో అభివృద్ధి చేస్తారని మేము కలలో కూడా ఊహించలేదు. దుర్గంధభరిత వాతావరణాన్ని తొలగించి ఆహ్లాదాన్ని నింపిన ప్రభుత్వానికి, హైడ్రాకు మా కృతజ్ఞతలు" అని వారు తెలిపారు. చిన్నారులందరూ కమిషనర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పగా, ఆయన వారికి స్వీట్స్ పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు.

# గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల



పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?


ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం



తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ



చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది



మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

# పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

# పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem




# బెంగళూరులోనూ ఏఎంబీ సినిమాస్...

**ప్రారంభోత్సవ తేదీ ప్రకటించిన మహేశ్ బాబు**
**బెంగళూరులో ఏఎంబీ సినిమాస్**
**సౌత్ ఇండియాలోనే తొలి డాల్బీ ఎక్స్‌పీరియన్స్!**
**హైదరాబాద్ తర్వాత బెంగళూరులో ఏఎంబీ సినిమాస్ విస్తరణ**
**జనవరి 16న అధికారికంగా ప్రారంభం కానున్న మల్టీప్లెక్స్**


టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు వ్యాపార రంగంలో మరో కీలక ముందడుగు వేశారు. హైదరాబాద్‌లో అత్యంత విజయవంతంగా నడుస్తున్న ఏఎంబీ (ఏషియన్ మహేశ్ బాబు) సినిమాస్ మల్టీప్లెక్స్‌ను ఇప్పుడు బెంగళూరుకు విస్తరించారు. జనవరి 16న బెంగళూరులో ఏఎంబీ సినిమాస్ అధికారికంగా ప్రారంభం కానుందని మహేశ్ బాబు స్వయంగా ప్రకటించారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి 'డాల్బీ సినిమా' ఎక్స్‌పీరియన్స్‌ను ఈ మల్టీప్లెక్స్ అందించనుండటం విశేషం. ఈ విషయాన్ని మహేశ్ బాబు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. "జనవరి 16న బెంగళూరులో ఏఎంబీ సినిమాస్ తలుపులు అధికారికంగా తెరుచుకోనున్నాయి సౌత్ ఇండియాలోనే తొలి డాల్బీ సినిమా అనుభూతిని ఇక్కడ అందించబోతున్నాం. దీనిని సాకారం చేసేందుకు అసాధారణమైన కృషి చేసిన టీమ్ ఏఎంబీకి నా అభినందనలు. త్వరలోనే 'నమ్మ బెంగళూరు'లో అందరినీ కలుస్తాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఏషియన్ సినిమాస్‌తో కలిసి మహేశ్ బాబు ఏర్పాటు చేసిన ఏఎంబీ సినిమాస్, అత్యుత్తమ థియేటర్ అనుభూతికి చిరునామాగా నిలిచింది. ఇప్పుడు బెంగళూరులోనూ అదే స్థాయిలో ప్రపంచస్థాయి సినిమా వీక్షణ అనుభూతిని అందించేందుకు సిద్ధమవ్వడంతో అక్కడి సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నా: అనసూయ

**శివాజీపై వ్యాఖ్యల తర్వాత విమర్శలు ఎదుర్కొంటున్న అనసూయ**
**తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచినందుకే కఠిన పరిస్థితులు ఎదుర్కొంటున్నానని వెల్లడి**
**న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందన్న అనసూయ**



సినీ నటుడు శివాజీ మహిళల వస్త్రధారణపై చేసిన కామెంట్లు వివాదాస్పదం అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై నటి అనసూయ భరద్వాజ్, సింగర్ చిన్మయి లాంటి వాళ్లు శివాజీపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో, అనసూయ తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందిస్తూ భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. తాను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నానని అనసూయ తెలిపారు. "ప్రస్తుతం నేను బాగానే ఉన్నాను. అనవసర ఆందోళనలు వద్దు. ఒక మహిళగా నా అభిప్రాయం, స్వేచ్ఛ వ్యక్తపరచినందుకే ఇలాంటి కఠిన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కానీ ఇలాంటి అనుభవాల నుంచే మరింత బలం పొందుతున్నా. నా వెనుక నిలిచిన ధైర్యవంతమైన మహిళల మద్దతు నాకు గొప్ప శక్తి. మనమందరం మనుషులమే. భావోద్వేగాలు, బలహీన క్షణాలు సహజం. సిగ్గుపడను. నిజమైన బలం ఏమిటంటే... కష్టాలు వచ్చినా మళ్లీ లేచి నిలబడటమే. క్లిక్‌బైట్‌లు, ఊహాగానాలకు దూరంగా ఉండండి. న్యాయ వ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. నా తరపున నిలబడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి క్లిష్ట సమయంలో లభించే గౌరవం, తోడ్పాటు నా గొప్ప ఆస్తి. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు" అని ఇన్స్టాలో పేర్కొన్నారు.



# మనీషా కొయిరాలా చిన్నప్పుడు ఎలా ఉందో చూశారా..!

**చిన్ననాటి స్కూల్ నాటకంలో రాజు వేషంలో ఉన్న ఫోటో షేర్ చేసిన మనీషా**
**సోషల్ మీడియాలో తన చిన్నప్పటి ఫోటోను పంచుకున్న నటి**
**హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మనీషా కోయిరాలా**
**జిమ్‌లో వర్కౌట్లు చేస్తూ ఫిట్‌నెస్‌పై శ్రద్ధ పెట్టిన నటి**
**ఇటీవల నేపాల్‌లో కుమారి మాత దర్శనం చేసుకున్న 'హీరామండి' స్టార్**

ప్రముఖ నటి మనీషా కోయిరాలా సోషల్ మీడియాలో తన అభిమానులతో పంచుకున్న ఒక చిన్ననాటి ఫోటో ఇప్పుడు వైరల్ అవుతోంది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేసిన ఈ ఫోటోలో, మనీషా స్కూల్ నాటకంలో భాగంగా రాజు గెటప్‌లో కనిపించారు. భారీ ఆభరణాలు, పెద్ద మీసంతో పాటు నుదుటిపై తిలకం ధరించి రాజఠీవిని ప్రదర్శించారు. చిన్న వయసులోనే ఆమె ముఖంలో పలికిన హావభావాలు చూస్తుంటే, ఆమె పుట్టుకతోనే నటి అనిపిస్తోందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల మనీషా సోషల్ మీడియాలో చాలా చురుగ్గా ఉంటున్నారు. తాజాగా హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో దేవతా విగ్రహం ఎదుట ప్రార్థన చేస్తున్న ఫోటోను ఆమె పంచుకున్నారు. అంతకుముందు జిమ్‌లో వర్కవుట్ చేస్తున్న వీడియోను కూడా షేర్ చేశారు. ట్రెడ్‌మిల్‌పై నడుస్తున్న వీడియోకు "ఎప్పటికీ వదిలిపెట్టవద్దు" అనే స్ఫూర్తిదాయకమైన క్యాప్షన్ జోడించారు. కొద్ది రోజుల క్రితం, మనీషా తన సొంత దేశమైన నేపాల్‌లో కుమారి మాత పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తన అనుభూతిని పంచుకుంటూ, "వినమ్ర హృదయంతో కుమారి దర్శనం చేసుకున్నాను. నా విశ్వాసాన్ని, కృతజ్ఞతను సమర్పించాను. ఆమె ఆశీస్సులు మన దేశానికి శాంతి, వివేకం, సామరస్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని రాశారు. ప్రస్తుతం మనీషా తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి సంబంధించిన అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటున్నారు.